**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పథం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

గురు వారం

02. 06. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-93

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :

గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## లాభాలు వచ్చేపంటలనే సాగుచేయాలి

- లాభాలు వచ్చేపంటలనే సాగుచేయాలి
- వాణిజ్య పంటల సాగుతో లాభాలు రెట్టింపు
- ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలు
- ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం
- నూనెగింజల పంటలను ఎంచుకుంటే అధికలాభాలు
- మూసపద్ధతిలో వ్యవసాయ పద్ధతులను వదులుకోవాలి
- సాగుసన్నాహక సదస్సులో మంత్రులు నిరంజన్,జగదీశ్వర్ రెడ్డి




**నల్లగొండ, జూన్ 1 (అక్షర వెలుగు):** మూస ధోరణిలో ఒకే రకమైన పంటలు పండించకుండా, వాణిజ్య పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. లాబాలు తెచ్చిపెట్టే పంటలను మాత్రమే రైతులు సాగుచేయాలన్నారు. అన్నదాతలను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నల్లగొండ, యాదాద్రి జిల్లాల వ్యవసాయ అధికారులకు, రైతుబంధు సమితి సభ్యులకు వానాకాలం సాగు సన్నద్ధతపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాన ఏర్పడ్డ తరవాత ఇవాళ రాష్ట్రంలో ఉన్న బీడు భూములన్ని పలు రకాల పంటలతో కళకళలాడుతున్నాయని తెలిపారు. 2020-21 సంవత్సరంలో 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ పండించిందని గుర్తు చేశారు. దేశానికే అన్నం పెట్టేస్థాయికి తెలంగాణ చేరుకోవడం మనందరికీ గర్వకారణం అని మంత్రి పేర్కొన్నారు.ప్రజల జీవన విధానంలో మార్పులు వచ్చాయి. ప్రజల ఆహారపు అలవాట్లు కూడా మారాయి. వాటికి అనుగుణంగా తృణ ధాన్యాలు, ఉద్యానవన పంటలను కూడా పండించాలని మంత్రి సూచించారు. ఇవాళ నూనె గింజల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 2 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టామన్నారు. భవిష్యత్ లో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ పత్తి అంటే హాట్ కేక్ లాగా అమ్ముడు పోతుందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆముదం పంటకు కూడా అద్భుతమైన లాభాలు వస్తాయి. పంట మార్పిడి వల్లనే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. వ్యవసాయ అధికారులు పర్యటనలు చేసి, కొత్త కొత్త వ్యవసాయ విధానాలు తెలుసుకోవాలని మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. మంచి దిగుబడి, ధర వచ్చే పంటలను సాగు చేయాలని మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి సూచించారు. రైతులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. వాణిజ్య పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయని అప్పుడే అన్ని రకాలుగా అన్నదాతలు అభివృద్ధి చెందుతారని మంత్రులు పేర్కొన్నారు. పత్తికి భారీ డిమాండ్ ఉందని.. వీలైనంత ఎక్కువగా సాగు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సూచించారు. తెలంగాణ పత్తి అంటే హాట్‌కేక్‌లా అమ్ముడు పోతుందన్నారు. రాష్ట్రంలో బీడు భూములన్నీ పచ్చగా మారాయని.. తెలంగాణలో గతేడాది 3 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని వెల్లడించారు. ప్రజల జీవన విధానంలో ఆహారంలో మార్పు వచ్చిందని తెలిపారు. తృణధాన్యాలు, ఉద్యాన పంటలు వేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం నూనెగింజల కొరత తీవ్రంగా ఉందని.. రాష్ట్రంలో నూనెగింజల సాగు పెరగాలన్నారు. దాదాపు10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు వ్యూహాత్మక అడుగులు వేయాలని నిరంజన్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో వ్యవసాయానికి అన్ని రకాల వసతులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పత్తి పంట

2

## తెలంగాణలో పాగా వేయడమే బిజెపి లక్ష్యం



- హైదరాబాద్ కేంద్రంగా బిజెపి జాతీయకార్యవర్గ భేటీ
- జూలై మూడో వారంలో ఉంటుందన్న సూచనలు

**న్యూఢిల్లీ, జూన్ 1 (అక్షర వెలుగు):** తెలంగాణలో పాగా వేస్తామని ప్రకటస్తున్న బీజేపీ నేతలు ఇక్కడ కార్యకలాపలు ఉధృతం చేస్తున్నారు. ఓబిసి అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌కు రాజ్యసభ ప్రవేశం కల్పించారు. ఈ క్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్‌లో జరపనున్నట్ఉ తెలుస్తోంది. జూలై 3 వ వారంలో ఈ సమావేశాలు ఉండవచ్చని పార్టీ శ్రేణుల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణపై ఫోకస్ పెట్టిన బిజెపి అనేక కార్యక్రమాలను చేపట్టింది. బండి సంజయ్ పాదయాత్ర ముగగింపు కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. కెసిఆర్, టిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. అలాగే వరుసగగా ఇప్పుడు టిఆర్ఎస్‌నఉ లక్ష్యంగా చేసుకుని కేంద్రపథకాలు, నిధుల విడుదలపై విమర్శలు చేస్తున్నారు. టిఆర్ఎస్‌కు దీటుగా విమర్శలకు పదను పెట్టారు. ఈ క్రమంలో

2

## సివిల్స్ విజేతలకు మంత్రి అభినందనలు

దేశ సేవలో ముందుండాలన్న హరీష్ రావు



**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** సివిల్స్ విజేతలు తమ ఉద్యోగ నిర్వహణలో దేశం కోసం పనిచేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశానికి అత్యున్నత సేవలు అందించాలని మంత్రి ఆకాంక్షించారు. ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన పలువురికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో అల్పాహార విందు ఇచ్చారు. సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, మెంటార్ మల్లవరపు బాలలత నేతృత్వంలో సివిల్స్ ర్యాంకర్లు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి హరీశ్‌రావు ఘనంగా సత్కరించారు. సివిల్స్‌లో ర్యాంకులు సాధించి తెలుగువారందరికీ గర్వకారణంగా నిలిచారని

2

## లఖింపూర్ కేసులో ప్రత్యక్ష సాక్షి దారుణ హత్య



**లక్నో, జూన్ 1 (అక్షర వెలుగు):** లఖింపూర్ కేసులో ప్రత్యక్ష సాక్షి, భారతీయ కిసాన్ యూనియన్ నేత దారుణ హత్యకు గురయ్యారు. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ఆయన మరణించారు. లఖింపూర్ జిల్లాలో మంగళవారం

2

## ఎనిమిదేళ్లలో ఐటిలో అగ్రగామిగా తెలంగాణ

- కరోనా కష్టాల్లోనూ అంచనాలకు మించిన ప్రగతి
- జాతీయ సగటు కంటే 9 శాతం ఎక్కువ వృద్ధి సాధించాం
- ఐటి వార్షిక నివేదిక విడుదల చేసిన మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** గడిచిన ఎనిమిదేళ్లలో తెలంగాణలో ఐటీరంగంలో అద్భుతమైన పురోగతి సాధించామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. 2021-22 ఏడాదికి ఐటీ వార్షిక నివేదిక బుధవారం విడుదల చేశారు. హైటెక్ సిటీలోని టెక్ మహీంద్రా కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం నుంచి సాధించిన పురోగతిని వివరించారు. కరోనా మహమ్మారి ప్రభావం ఉన్నా గతేడాది అంచనాలకు మంచి రాణించామన్నారు. ఐటీ, అనుబంధ ఎగుమతుల్లో గతేడాది

2

## కెసిఆర్ రైతులకు చేసిందేమీ లేదు: షర్మిల



**ఖమ్మం, జూన్ 1 (అక్షర వెలుగు):** సీఎం కేసీఆర్ రైతులకు చేసిందేమీ లేదని జాఖిఖ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఎనిమిదేండ్ల పాలనలో ఎనిమిదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో పాదయాత్రలో భాగంగా రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పిన కెసిఆర్ ఆ హామిని ఎందుకు మర్చిపోయారని ప్రశ్నించారు. అప్పులు తీర్చలేక బ్యాంకుల్లో వడ్డీల మీద వడ్డీలు కడుతున్నారన్నారు. బీజేపీతో

2

## కీసరలో కాంగ్రెస్ రెండ్రోజుల చింతన్ శిబిరం

- రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా రోడ్‌మ్యాప్
- పతాకావిష్కరణతో ప్రారంభించిన సిఎల్‌పి నేత భట్టి
- శిబిరానికి దూరంగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** చింతన్ శిబిర్‌లో అందరి నేతల అభిప్రాయాలు తీసుకుంటామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని కమిటీలతో సమగ్రంగా చర్చిస్తామని వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరలోని శిబిరం వద్ద కాంగ్రెస్ పతాకావిష్కరణ చేసిన భట్టి.. పీసీసీ నవసంకల్ప మేథోమధన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతన్ శిబిర్ తీసుకునే నిర్ణయాలు రాబోయే ఎన్నికలకు రోడ్ మ్యాప్‌గా ఉంటాయని సీఎల్పీ నేత

2

## కోటి ఎకరాల మాగాణం లక్ష్యంగా ప్రాజెక్టులు

- శరవేగంగా కాళేశ్వరం నిర్మాణం పూర్తి
- కోనసీమను తలపించేలా నీటిపారకం



**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** కోటి ఎకరాల మాగాణమే ప్రధాన లక్ష్యంగా రూపొందించిన ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా సాగుతున్న వేళ తెలంగాణ మరో కోనసీమ కావడానికి ఇంకెంతో దూరం లేదు. గలగలా పారే నీటితో పచ్చని పొలాలు తెలంగాణలో దర్శనమివ్వబోతున్నాయి. తెలంగాణ సర్కారు చిత్తశుద్ధి, ప్రధానంగా సీఎం కేసీఆర్ సంకల్పం, అలుపెరగని శ్రమ కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. కాళేశ్వరం.. పాలమూరు-రంగారెడ్డి.. డిండి ఎత్తిపోతల..లోయర్ పెనుగంగ.. వంటి

2

## జూన్ 3నుంచి రాజధానిలో పట్టణప్రగతి: తలసాని

**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** గ్రేటర్‌లో ఈ నెల 3 నుంచి 15 రోజులు పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలా, గార్బేజి, హరితహారం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎస్ఎన్‌డీపీతో నగరంలో నాలాల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయంలో పట్టణ ప్రగతి రివ్యూ ముగిసిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. పట్టణ ప్రగతిలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి సహకారం అందించాలని కోరారు. గత ప్రభుత్వాలు నాలాలను పట్టించుకోలేదని... కానీ తాము దూరదృష్టితో పనులు

2

## యువకుడి అనుమానాస్పద మృతి

రైలుపట్టాలపై శవం కనుగొన్న పోలీసులు

**మెదక్, జూన్ 1 (అక్షర వెలుగు):** ఇంటి నుంచి బయటికి వెళ్లి కనిపించకుండా పోయిన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో రైలు పట్టాలపై పడి మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణ పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మాచిరెడ్డి సాయిరామ్ రెడ్డి (27) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో రైలు పట్టాలపై శవంగా కనిపించాడు. అతడు పల్సర్ బైక్ పై వచ్చి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. ఘటనా ప్రదేశంలో కాటన్ మద్యం సీసాలు ఉండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాయిరామ్ రెడ్డిని ఎవరో హత్య చేసి పట్టాలపై పడేసి ఉంటారని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్‌లో లీడర్లు తప్ప కేడర్ ఉండదు



బిజెపి అధ్యక్షుడు నడ్డా వెల్లడి

**భోపాల్, జూన్ 1 (అక్షర వెలుగు):** కాంగ్రెస్‌లో అంతా లీడర్లు తప్ప కార్యకర్తలు ఉండరని భారతీయ జనతా పార్టీ అధినేత జేపీ నడ్డా అన్నారు. ఈ విషయాన్ని ఆ పార్టీకి చెందిన ఓ కార్యకర్తే స్వయంగా చెప్పాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక కార్యకర్తను కలిశానని ఆ కార్యకర్త తనతో చెప్పిన విషయాలను బుధవారం ఆయన మీడియాతో పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ లీడర్లే ఉంటారని, క్యాడర్ ఏమాత్రం

2

## సంపాదకీయం

# అభివృద్ధికి తెలంగాణ నమూనా !

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కెసిఆర్ అన్న మూడక్షరాలు సింహనాదంగా మారి.. ఉరకలెత్తించ డమే కాదు... రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసింది. ఒక్కో అడుగు ముందుకే ఇక అన్న ధైర్యంతో కదనరంగంలో వెనుదిరిగి చూడకుండా ముందుకు సాగిన బాహుబలిగా నిలిచారు. తెచ్చిన తెంలగాణ భౌగోళిక స్వరూపాన్ని మార్చేసి.. అభివృద్ది పథంలో అగ్రభాగాన నిలపడంలో కూడా ఆయన కృషి మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది. ప్రజాస్వామ్యంలో నిత్యం అనేక ప్రతికూలతలు...విమర్శలు.. దెప్పి పొడుపులు సర్వసాధారణమైనా..ఎత్తిన కాడి దించకుండా ముందుకు సాగుతున్న కృషీవలుడిగా కెసిఆర్ గురించి చర్చించుకోవాల్సిందే. దేశంలోని ఇతరరాష్ట్రాలతో పోల్చినా.. కేంద్రం పాలనతో పోల్చినా..ఏ రంగంలో అయినా తెలంగాణ ముందు వరసలో ఉందనడంలో సందేహం లేదు. ఎనిమిదేళ్లకు ముందు పరిస్థితులు ఇప్పుదున్న పరిస్థితులపై చర్చ చేస్తే కెసిఆర్ చరిత్ర సృష్టించారనే చెప్పాలి. కెసిఆర్ చేతిలో మంత్రదండం లేదు. కుప్పలుతెప్పులగా ధనరాశులు లేవు. అయినా ఉన్నంతలో శ్రమించి ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచనచేసి కార్యక్రమాలను అమలు చేస్తున్న తీరు అభినందనీయం. ఆయన పథకాలు ప్రజల ఆర్థికస్థితిగతులను బాగుపరిచేవే తప్ప చెడు చేసేవి ఎంతమాత్రం కాదు. పథకాలను పక్కదోవ పట్టించే వారు ఎప్పుడూ ఉంటారు. అయినా తెలంగాణ అభివృద్ధి పథకాల్లో ఈ ఎనిమిదేళ్ల కాలమే కీలకమని చెప్పాలి.ఎన్నో ఏళ్ల నుంచి జరగని అనేక కార్యక్రమాలు జరిగాయి. కాళేశ్వరం ఎత్తిపోతలతో గోదావరిని పరుగెత్తించిన అపరభగీరథుడనే చెప్పాలి. గోదావరి నీళ్లు యాదాద్రి చెంతకు వచ్చి స్వామి కాళ్లు కడుగుతున్నాయంటే అది కెసిఆర్ స్వప్నమనే చెప్పాలి. ఇతరులెవరూ ఇంతటి సాహసకార్యం చేస్తారని ఊహించలేము. యాదాద్రి వైభవం..ఎంతచెప్పుకున్నా తక్కువే. రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ కావచ్చు..చెరువుల పూడికతీత కావచ్చు..మిషన్ భగీరథ కావచ్చు..అనేకానేక పథకాలతో పాటు తాజాగా అమలు చేస్తున్న దళితబంధు కావచ్చు... కొంత దుబారా ఉన్నప్పటికీ ప్రజలకు మేలుచేసేవిగానే గుర్తించాలి. ఉమ్మడి ఎపిలో ఇంతలా పథకాలను పరుగెత్తించిన దాఖలాలు లేవు. నిజాని కి కెసిఆర్కున్న విజన్గురించి చర్చించుకోవాలి. ఆయనకు వనరులను ఎలా వాడుకోవాలో బాగా తెలుసు. దేశంలో కూడా ఇలాంటి మార్పులు రావాలన్నదే కెసిఆర్ తపన. అవి సాకారం కావాలంటే రాజకీయ సంకల్పం కావాలి. ఆ సంకల్పంతో సాగుతున్న కెసిఆర్కు దేశంలోని ఇతర పార్టీలు సహకరిస్తే మార్పు తప్పకుండా సాధ్యం అవుతుంది. నీటి వనరులను ఉపయోగించుకోవడం, ఉన్న భూముల్లో మంచి పంటలు పండించడం, నిరంతర విద్యుత్ సౌకర్యాన్ని సాకారం చేయడం వంటి లక్ష్యాలను పదేపదే ప్రస్తావిస్తున్న కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో అవకాశం వస్తే ఇవన్నీ చేసిచూపగల దమ్మున్న లీడర్గా చెప్పుకోవచ్చు .అందుకే సిఎంగా కెసిఆర్ ఇప్పుడు అందరివాడుగా దేశంలో అడుగిడాలని తపిస్తున్నారు. అందరి ఆశలను తీర్చాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. అలాగే తెలంగాణ ఈ ఎమిదేళ్లలో కన్నా మరింత ప్రగతి సాధనలో ముందుకు సాగాల్సిన తరుణమిది. సరికొత్త తెలంగాణ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాలి. చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు సాగాల్సి ఉంది. పెండింగ్ పనులను పూర్తి చేసుకుంటూనే ప్రధానంగా విద్య, నిరుద్యోగం, ఆరోగ్య రంగాలపై ప్రధాన దృష్టి సారించాల్సి ఉంది. తెలంగాణ ఉద్యమ నేపథ్యం.... కొత్తగా ఏర్పడ్డ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు.. కారణంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే దేశానికి అసవరమైన విధానాలను రూపొందించి ముందుకు సాగారు. చేపట్టిన కార్యక్రమాలు బహుళ ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. ఘనర్షణాత్మక రాజకీయాలు సరికాదు. ప్రత్యామ్నాయ రాజకీయంతో దేశప్రజలకు అభివృద్ధి ప్రణాళికలను చూపి అమలు చేయించగల ఉద్ధండుడిగా కేసీఆర్ నిలబడతాడనడంలో సందేహం లేదు. నిరంతర కరెంట్ కెసిఆర్ సాధించిన అతిపెద్ద విజయంగా చెప్పుకోవాలి. దేశంలో ఏ రాష్ట్రంలోనూ దీనిని ముట్టుకున్న వారు లేరు. చెరువుల పునరుద్ధ రణ, మిషన్ భగీరథ, ప్రాజెక్టుల నిర్మాణం తదితర అంశాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ముందు కనిపిస్తున్న విజయాలు. తెలంగాణ పురోభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తెరాస ప్రభుత్వా న్ని ప్రజలు అందుకే దీవించారు. తెలంగాణ అభివృద్ధి, ఆదాయ ప్రగతి ఎట్టిపరిస్థితులో ఆగి పోకుండా చూడాల్సిన బాధ్యత కూడా కెసిఆర్పైన ఉంది. నిరుద్యోగలుకు ఉద్యోగాల కల్పన, స్వయం ఉపాధి పథకాలు పెద్ద ఎత్తున చేపట్టాలి. మన తెలంగాణలో ఎన్నో వనరులు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటే ఇదేమంత పెద్ద కష్టమైన పని కాదు. ఉద్యోగ ఖాళీలను వీలైనంత త్వరగా భర్తీ చేస్తామని చెప్పడమే గాకుండా ఇటీవలే వాటికి ప్రకటనలు కూడా అందించారు. దీంతో యువత ఇప్పుడు భరోసాతో ఉంది. ఇప్పటికే 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తున్నందున అనుబంధ రంగాలను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. అనుత్పాదక రంగాలకు సంబంధించి కొంత ధైర్యంగా పోవాలి. కిలో రూపాయి బియ్యం ప్రభుత్వ ఖజానాకు గుదిబండగా మారింది. ఇది కొందరి జేబులు నింపే కార్యక్ర మంగా సాగుతోంది. మరికొందరికి ఆదాయవనరుగా ఉంది. ఇలాంటి పథకం వల్ల ప్రభుత్వ సొమ్ము వృధా అవుతోంది. దీనిని అరికట్టాల్సి ఉంది. సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతి వ్యక్తి రికార్డు తయారు చేయిస్తున్నారు. ఈఎన్టీ, దంతాలు, అత్యుత్తమమైన ఆరోగ్య పరీక్షలను చేపట్టి ప్రజలందరి రికార్డు తయారు చేయిస్తామన్నారు. ప్రజలకు ఉచిత పథకాలను కొంతయినా తగ్గించుకోవాలి. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా.. ఇవ్వని హామీలనూ అమలు చేస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని చెప్పాలి.

**పృధ్విరాజ్ గోసుకొండ**
ఎడిటర్

# బిసి కులాల ఆత్మగౌరవ భవనాల కల సాకారం

**అన్ని కులాలు కలసి రావాలని అన్న మంత్రి గంగుల**

**ఉప్పల్ భగాయత్‌లో దేవాంగకుల భవనానికి శంకుస్థాపన**

**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాల కల సాకారమయిందని, ముఖ్యమంత్రి కేసిఆర్ సంకల్పంతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కృషితో బుధవారం ఉప్పల్ భగాయత్ లో దేవాంగ కులానికి సంబంధించిన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఏక సంఘంగా ఏర్పడిన ఆయా కుల సంఘాల ఆత్మగౌరవ భవన నిర్మాణాల ట్రస్ట్ లు ఈ భవన నిర్మాణాలను చేపడుతున్నాయి. ప్రభుత్వం ఉప్పల్ భగాయత్ లో దేవాంగ కులస్తుల ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం చెరో ఎకరా భూమి చెరో కోటి రూపాయలు మంజూరు చేసింది.ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ బీసీలు వెనుకబడిన వారు కాదని గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకకు నెట్టేయబడ్డామన్నారు. ఏ కేంద్ర, రాష్ట్ర






ప్రభుత్వము, ఏ ముఖ్యమంత్రి బీసీలను పట్టించుకోలేదని, కనీస వసతి కోసం గుంట జాగ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ సీఎం కేసీఆర్ బీసీ కులాలు ఆత్మగౌరవంతో తలెత్తుకు బతకాలని హైదరాబాద్ నడిబొడ్డున వేల కోట్ల విలువ చేసే అత్యంత ఖరీదైన స్థలాల్ని కేటాయించారని, 41 బీసీ కులాలకు ఎనభై మూడు ఎకరాలు కేటాయించారన్నారు. అంతేకాకుండా భవనాలు నిర్మించుకోవడానికి సైతం ఎకరాకు కోటి రూపాయలు కేటాయించారన్నారు. అందులో భాగంగానే ఉప్పల్ భగాయత్ లోని దేవాంగ కులస్తుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి




శంకుస్థాపన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇప్పటి వరకు 15కుల సంఘాలు ఒక్కతాటి పైకి వచ్చి ఏక సంఘాలుగా ఏర్పడ్డాయని వాటికి అనుమతి పత్రాలు అందచేసామని. వాటిలో దేవాంగ కుల సంఘ భవనానికి భూమి పూజ జరిగిందని, మిగతా అన్ని సంఘాలు కూడా ఒక్కతాటి పైకి వచ్చి త్వరలో ఏకసంఘంగా ఏర్పడి భవన నిర్మాణాలు ప్రారంభించుకోవాలని ఈ వేదిక ద్వారా కోరారు.సీఎం కేసీఆర్ పాలనలో బీసీలుగా పుట్టడం అదృష్టం అన్నారు. ఉన్నత వర్గాలకు దీటుగా బీసీలు సైతం బతకాలని, వేల కోట్లు నిధులు ఇస్తే సరిపోదని వారు ఆత్మ గౌరవంతో ఉండేలా ప్రభుత్వం గౌరవించుకోవాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు.

# కెకె మృతిపై అనుమానాలు

**పోస్ట్ మార్టమ్ నివేదిక తరవాతే వివరాలు**



**కోల్‌కతా, జూన్ 1 (అక్షర వెలుగు):** ప్రముఖ బాలీవుడ్ గాయకుడు కృష్ణకుమార్ కున్నత్ మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందడంతో చిత్రసీమలో తీవ్ర విషాదం అలముకుంది. లైవ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆ తర్వాత హోటల్ చేరుకున్న అనంతరం ఆయన కుప్పకూలి పోయాడు. రాత్రి 10.30 గంటల సమయంలో కలకత్తా మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తరలించగా.. అక్కడ వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. అయితే, కేకే గుండెపోటుతో మృతి చెందినట్లు వార్తలు వస్తుండగా.. పూర్తి కారణాలు తెలియరాలేదు. మరికొద్దిసేపట్లో ఆయన పార్థీవ దేహానికి ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించనున్నారు. పోస్టుమార్టం నివేదికలో మృతి గల కారణాలు స్పష్టంగా తెలియనున్నాయి. అయితే, కేకే మృతికి సంబంధించి మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కేకే ఆసుపత్రికి చేరిన సమయంలో తల, ముఖంపై గాయం గుర్తులున్నట్లు సమాచారం. గాయం ఎలా అయ్యిందనే తెలియాల్సి ఉంది. గాయం కారణంగానే మృతి చెందారా? లేదంటే గుండెపోటుతో మృతి చెందారా? అనే విషయం పోస్టుమార్టం నివేదికలో తేలిపోనున్నది. మరో వైపు కేకే మరణంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు అసాధారణ మరణంగా కేసు నమోదు చేశారు. ఈవెంట్ నిర్వాహకులు, హోటల్ సిబ్బందిని పోలీసులు విచారించే అవకాశం ఉన్నది. ఇదిలా ఉండగా.. కేకే కుటుంబ సభ్యులు ముంబై నుంచి కోల్‌కతాకు చేరుకున్నారు. పోస్టుమార్టం అనంతరం కేకే భౌతిక కాయాన్ని ముంబైకు తరలించనున్నారు. అయితే, విమానాశ్రయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం గన్ సెల్యూట్ చేయనుందని సీఎం మమతా బెనర్జీ తెలిపారు.

# చలానా కోసం పోలీసుల దుర్మార్గం

**చిన్నారి మృతిపై డికె అరుణం ఆవేదన**

**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** ట్రాఫిక్ పోలీసుల నిర్వాకం వల్ల చిన్నారి మృతి చెందిన ఘటన తనను కలిచి వేసిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. నిండు నూరేళ్ళు జీవించాల్సిన చిన్నారి పోలీసుల నియంత ధోరణికి బలి అయ్యాడని అన్నారు. చిన్నారి మృతికి కచ్చితంగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని, పోలీసులకు కూడా కుటుంబాలు ఉంటాయన్న విషయం మర్చిపోయి విధులు నిర్వహిస్తున్నారని డీకే అరుణ అన్నారు. తల్లి తండ్రుల కడుపు కోతకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డీకే అరుణ డిమాండ్ చేసారు. మంగళవారం యాదాద్రి జిల్లా వంగపల్లి నుంచి చికిత్స కోసం హైదరాబాద్ నగరంలో నిలోఫర్ ఆసుపత్రికి చిన్నారిని తీసుకొని వస్తున్న ఓ కుటుంబం కారును పోలీసులు చలాన్ ఉందంటూ నిలిపి వారితో డబ్బు కట్టించుకునే వరకు వదలక పోవడంతో, మార్గ మధ్యంలోనే చిన్నారి మృతి చెందడం తనను వ్యక్తిగతంగా కలిచి వేసిందన్నారు.

## కాంగ్రెస్‌లో లీడర్లు తప్ప కేడర్ ఉండదు

(మొదటి పేజీ తరువాయి) ఉండదని ఆ కార్యకర్త తనతో చెప్పినట్లు నడ్డా చెప్పుకొచ్చారు. మధ్యప్రదేశ్ పర్యటనకు వచ్చిన ఆయన భోపాల్‌లోని రాజభోజ్ ఎయిర్‌పోర్ట్‌లోనే మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. నిన్ననే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక కార్యకర్తను కలిశాను. పార్టీకి 40 మంది మహామంత్రులు, 156 మంది మంత్రులు ఉన్నారు కానీ ఒక్క కార్యకర్త లేదని నాతో చెప్పాడు. కానీ బీజేపీ పాలసీ దేశమే ముందు. దేశం కోసం మాత్రమే మేము పనిచేస్తాం. మా కార్యకర్తలే బీజేపీని ఉన్నత స్థానంలో నిలబెట్టారు' అని నడ్డా అన్నారు.

# కెసిఆర్ రైతులకు చేసిందేమీ లేదు: షర్మిల

(మొదటి పేజీ తరువాయి) కుమ్మక్కై.. బాయిల్డ్ రైస్ ఇవ్వనని కేసీఆర్ కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్నారని మండిపడ్డారు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం తప్ప..ఎవరూ బాగుపడలేదన్నారు. బంగారు తెలంగాణ చేస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సివిల్స్ విజేతలకు మంత్రి అభినందనలు

(మొదటి పేజీ తరువాయి) మంత్రి అభినందించారు. స్వయంగా ఐఎఎస్ అయిన బాలలత.. హైదరాబాద్‌లో ఐఎఎస్ శిక్షణ సంస్థ సీఎస్‌బీ అకాడమిని ఏర్పాటుచేసి ఇప్పటివరకు వందమందికిపైగా సివిల్స్ విజేతలను తీర్చిదిద్దడం గర్వకారణమన్నారు.సీఎస్‌బీ అకాడమీ నుంచి భవిష్యత్తులో మరింత మంది విజేతలు రావాలని, దేశానికి అత్యున్నత సేవలు అందించాలని మంత్రి హరీశ్‌రావు ఆకాంక్షించారు. సివిల్స్ విజేతలను సన్మానించి ప్రోత్సహించినందుకు మంత్రికి బాలలత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎస్‌బీ అకాడమీ ద్వారా మరింతమంది సివిల్స్ ర్యాంకర్లను దేశానికి అందిస్తామని ఆమె హామీనిచ్చారు. ఇప్పటికే తెలుగువారు పెద్దసంఖ్యలో సివిల్స్ విజేతలుగా నిలిచారన్నారు. మంత్రిని కలిసిన వారిలో సుధీర్‌కుమార్‌రెడ్డి (ర్యాంక్-69), అరుగుల స్నేహ (136), బీ చైతన్య రెడ్డి (161), రంజిత్‌కుమార్ (574), స్మరణ్‌రాజ్ (676)తో పాటు ఎన్ఆర్ఐ మల్లవరపు సరిత ఉన్నారు.

**లఖింపూర్ కేసులో ప్రత్యక్ష సాక్షి**

## దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి) జరిగింది దుర్ఘటన. బీకేయూ జిల్లా అధ్యక్షుడైన దిల్బాగ్ సింగ్ మంగళవారం రాత్రి అలిగంజ్-ముండా రోడ్డులో వెళ్తుండగా గోలా కొత్వాలి సమీపంలో ఆయన ఎస్‌యూవీ కారును పంక్చర్ చేశారు. దీంతో ఆయన మధ్యలోనే ఆగాల్సి వచ్చింది. ఆ సమయంలోనే కాల్పులు జరపడంతో ఆయన మరణించినట్లు పోలీసులు తెలిపారు. గతేడాది అక్టోబర్ 3న కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రీ ప్రధాన నిందితుడిగా ఉన్న లఖింపూర్ ఖేరి దారుణంలో ప్రత్యక్ష సాక్షుల్లో బల్బీర్ సింగ్ ఒకరు.

# ఎనిమిదేళ్లలో ఐటిలో అగ్రగామిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి) 26.14శాతం వృద్ధి సాధించినట్లు తెలిపారు. జాతీయ సగటు 17.2 శాతం కంటే 9 శాతం ఎక్కువ వృద్ధి సాధించామన్నారు. 2021-22లో ఐటీ ఎగుమతుల విలువ రూ.1,83,569 కోట్లనీ, దేశంలో 4.5లక్షల ఉద్యోగాలు వస్తే హైదరాబాద్‌లో లక్షన్నర వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఐటీ ఉద్యోగుల సంఖ్య 7,78,121గా ఉన్నాయని, తెలంగాణలో ఎనిమిదేళ్లలో 4.1లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఈ నెల 20న టీ హబ్ రెండో దశ ప్రారంభిస్తామని, టీ వర్క్స్ కొత్త ఫెసిలిటీ ఆగస్టు ప్రారంభించే యోచనలో ఉన్నట్లు కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో ఎనిమిదేళ్లలో 4 లక్షలకు పైగా ఐటీ ఉద్యోగాలు వచ్చాయనిమంత్రి కేటీఆర్ వెల్లడించారు. గతేడాదిలోనే లక్షన్నర ఉద్యోగాలు హైదరాబాద్‌లో వచ్చాయని మంత్రి తెలిపారు. కరోనా ఉన్నా కూడా హైదరాబాద్ నుంచి ఐటీ ఎగుమతులు పెరిగాయని పేర్కొన్నారు. గతేడాది దేశవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తే.. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షన్నర వచ్చాయని తెలిపారు. జాతీయ సగటు కంటే 9 శాతం ఎక్కువ సాధించాం. వన్ ప్లస్ కంపెనీ హైదరాబాద్‌లో టీవీలు తయారుచేస్తోందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణలో ఐటీ ఉద్యోగుల సంఖ్య 7,78,121కు చేరిందని తెలిపారు. ఈ నెల 20న టీహబ్ రెండో దశ ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. టీ వర్క్స్ కొత్త ఫెసిలిటీ ఆగస్టులో ప్రారంభించే యోచనలో ఉన్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## లాభాలు వచ్చేపంటలనే సాగుచేయాలి

(మొదటి పేజీ తరువాయి) వేయాలి. తెలంగాణ పత్తి అంటే హాట్‌కేక్‌లా అమ్ముడు పోతుంది. పత్తికి భారీ డిమాండ్ ఉంది. రాష్ట్రంలో నూనెగింజల సాగు పెరగాలి. ఆయిల్‌పామ్‌కు మంచి డిమాండ్ ఉంది. ఆయిల్‌పామ్‌లో 168 రకాల ఉప ఉత్పత్తులు ఉంటాయి. ఆయిల్‌పామ్ సాగుతో ఇండోనేషియా, మలేషియాకు మంచి ఆదాయం వస్తోంది. మనదేశంలో వంటనూనె ఉత్పత్తి తక్కువగా ఉంది. నూనె దిగుమతులకు ఏటా రూ.90 వేల కోట్లు వెచ్చిస్తున్నారు. భిన్నమైన పంటలు వేయాలని రైతులను కోరుతున్నామని నిరంజన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల రైతులకు సాగునీరు ఇచ్చామని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. రైతుబంధు పథకం ఎంతో ఉపయోగ పడిందన్నారు. పంటకు ధర నిర్ణయించే స్థితిలో ప్రస్తుతం రైతులు లేరని పేర్కొన్నారు. పంటధర కూడా రైతులే నిర్ణయించాలని కేసీఆర్ కోరుకున్నారని వివరించారు. ఈ దేశంలో వ్యవసాయాన్ని పట్టించుకున్న సీఎం కేసీఆర్ ఒక్కరేనని వెల్లడించారు. రైతు కూడా ఎకరాకు రూ.లక్ష ఆదాయం పొందాలని కేసీఆర్ లక్ష్యమన్నారు. నల్గొండ జిల్లాలో 80 శాతం భూములు ఎర్రనేలలు ఉన్నాయని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. ల్గ÷తులు ఎలాంటి పంటలు వేయాలనేది ఆలోచించాలి. వరి పండించడమే కాదు.. మెట్టపంటలు కూడా వేయాలి. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలే వేయాలి. రైతు కూడా ఎకరాకు రూ.లక్ష ఆదాయం పొందాలన్నదే కేసీఆర్ ఆలోచన అన్నారు. అధునాతన వ్యవసాయ విధానాలను ఎంచుకోవడం లో రైతులు ముందు వరుసలో ఉండాలని మంత్రి జగదీశ్ రెడ్డి సూచించారు. రైతులకు అన్ని విధాలా అండగా ఉండేలా వ్యవసాయ అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్ని జిల్లాలు తిరుగుతూ వానాకాలం సాగు సన్నద్ధతపై వర్క్ షాప్‌లను నిర్వహిం చడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగంలో నల్లగొండ జిల్లాకు ఎక్కువగా లాభం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. 2014కు ముందు రైతులు కరెంట్ కోసం ధర్నాలు చేసేవారు.. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని స్పష్టం చేశారు. చివరి ఎకరా వరకు కూడా సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఇవాళ నల్లగొండ జిల్లా సస్యశ్యామలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రైతుసమన్వయ సమితి ఛైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహా పలువురు ప్రజాప్రతినిధులు

## తెలంగాణలో పాగా వేయడమే బిజెపి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) జాతీయ కార్యవర్గ సమావేశాలను హైదరాబాద్ వేదికగా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మూడ్రోజుల పాటు జరిగే సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా పాల్గొంటారు. మూడు రోజుల పాటు మోదీ, షా హైదరాబాద్‌లోనే మకాం వేస్తారని తెలిసింది. 300 నుంచి 500 మంది వరకూ బీజేపీ సీనియర్ నేతలు ఈ సమావేశాలకు హాజరౌతారని భావిస్తున్నారు. హెచ్ఐసీసీలోని నోవాటెల్‌లో ఈ సమావేశాలు జరగవచ్చని భావిస్తున్నారు. తాజ్‌కృష్ణాను కూడా బీజేపీ నాయకులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో బీజేపీ నేతలు తరుణ్‌చుగ్, బీఎల్ సంతోష్ సమావేశాల ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని తెలిసింది. ఇదంతా కూడా తెలంగాణలో అధికారం లక్ష్యంగా సాగుతున్న వ్యూహంలో భాగమని అర్థం అవుతోంది.

## కోటి ఎకరాల మాగాణం లక్ష్యంగా ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి) ప్రాజెక్టులు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. రాష్ట్రంలోని పద్నాలుగు జిల్లాల ముఖచిత్రాన్ని మార్చే కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అందుబాటులోకి రావడం అనిర్వచనీయంగా కనిపిస్తున్నది. ఎనిమిదేళ్ల ప్రస్థానంలో ఈ ప్రాజెక్టులన్నీ మైలురాళ్లుగానే చెప్పుకోవాలి. గోదావరి తల్లి సైతం ముచ్చటపడేలా రూపుదిద్దుకుంటున్న బరాజ్‌లు.. ఎప్పుడు గోదావరిజలాలు ఎత్తిపోయాలా అనే ఉత్సుకతతో సాగుతున్న పంపుహౌస్‌ల నిర్మాణంతో కాళేశ్వరం అనేక రికార్డులను సొంతం చేసుకుంది.రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో పాలనాపరమైన ఇబ్బందులు, సాగునీటి ప్రాజెక్టులపరంగా సమైక్య పాలన నుంచి వారసత్వంగా వచ్చిన చిక్కులు.. కొన్ని నెలలపాటు సాగునీటిరంగం నెమ్మదిగా అడుగులు వేసింది. కానీ ఆ తర్వాత ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల పూర్తిపై ప్రత్యేక దృష్టిసారిస్తూనే, దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా చేపట్టనిరీతిలో సీఎం కేసీఆర్ ఒక ఇంజినీర్‌లా సాగునీటి ప్రాజెక్టులను రీడిజైనింగ్‌ను చేయించి ముందుకు సాగడంతో అవన్నీసాకారం అవుతున్నాయి. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా సాగునీటిరంగానికి పెద్దపీట వేసిన తెలంగాణ సర్కారు.. కోటి ఎకరాల మాగాణం కోసంచేస్తున్న భగీరథయత్నం యావత్తు భారతదేశాన్ని అబ్బుర పరుస్తున్నది. ప్రాజెక్టులంటే దశాబ్దాల తరబడి సాగేవనే విధానానికి చరమగీతం పాడి, నిర్మాణరంగంలో ప్రపంచ రికార్డులను తిరుగరాసేలా రేయింబవళ్లు భారీయంత్రాలతో జోరుగా సాగుతున్న పనులతో గొప్ప సాగునీటి విప్లవం దిశగా తెలంగాణ భూమిని పచ్చగా మార్చబోతున్నాయి. ప్రధానంగా ఈ వర్షాకాలం నుంచి బీడు భూముల్లో జలసిరులు కురవనున్నాయి.అన్ని ప్రాజెక్టుల్లో కాంక్రీట్, కాల్వలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణంలోనూ జరుగుతున్న పనుల వేగాన్ని తెలంగాణ సమాజం ఇప్పటివరకు ఏనాడూ చూసి ఎరుగదు. అందుకే తెలంగాణ ప్రయోజనాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ రూపొందించిన రీడిజైనింగ్.. నెలల వ్యవధిలోనే క్షేత్రస్థాయిలో పనుల రూపంలోకి వచ్చింది. జెట్ స్పీడ్‌తో జరుగుతున్న పనులతో ప్రాజెక్టులు సాకారం కావడమన్నది తెలంగాణ ప్రభుత్వ పట్టుదలకు నిదర్శనం.

## జూన్ 3నుంచి రాజధానిలో పట్టణప్రగతి: తలసాని

(మొదటి పేజీ తరువాయి) చేపడుతున్నామన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ముంపు ప్రభావం తగ్గుతుందని తెలిపారు. వచ్చే నాటికి ముంపు ప్రభావం లేకుండా చూస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు.

## కీసరలో కాంగ్రెస్ రెండ్రోజుల చింతన్ శిబిరం

(మొదటి పేజీ తరువాయి) భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రధానంగా ఆరు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌పై రెండు రోజులపాటు ఈ శిబిర్‌లో చర్చిస్తామన్నారు. మేడ్చల్ జిల్లా కీసరలోని బాల వికాస కేంద్రంలో పీసీసీ నవసంకల్ప మేథోమధన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్ర రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలను చింతన్ శిబిర్‌లో చర్చిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలపై అన్ని కమిటీలతో చర్చించి నివేదిక తయారు చేస్తామని వెల్లడించారు. ముందస్తుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ వల్ల పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హాజరు కాలేదని భట్టి స్పష్టం చేశారు. రెండు రోజులపాటు చింతన్ శిబిర్ కమిటీ సమావేశం కొనసాగుతుందని తెలిపారు. ఉదయపూర్ డిక్లరేషన్‌పై చర్చించడమే ప్రధాన అజెండాగా రెండ్రోజుల పాటు చింతన్ శిబిర్ కమిటీ సమావేశం కొనసాగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి 6 ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసిన పీసీసీ... అన్ని అంశాలపై చర్చించిన నివేదికను ఏఐసీసీకి పంపించనున్నట్లు వెల్లడించారు. పార్టీలో సంస్థాగతంగా మార్పులు, ఎన్నికలకు శ్రేణులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా చింతన్ శిబిర్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం, పార్టీ బలోపేతం, యువత, ఆర్థికం, సామాజిక న్యాయం, రాజకీయం వంటి 6 అంశాలపై సమగ్రంగా చర్చించేలా పీసీసీ ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చి.. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలనే లక్ష్యంతో ఈ మేథోమథన సదస్సును నిర్వహిస్తున్నట్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి రాకపోవడంలో ఎలాంటి వివాదం లేదని భట్టి తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జి మాణికం ఠాగూర్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు బోసురాజు, శ్రీనివాస్ కృష్ణన్ సమావేశంలో పాల్గొన్నారు. రానున్న ఎన్నికలకే లక్ష్యంగా నవసంకల్ప మేథోమధన శిబిరం కొనసాగుతుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఉదయ్‌పూర్‌లో తీసుకున్న అంశాలపై ఈ శిబిరంలో తీర్మానం ఉంటుందని పేర్కొన్నారు. కీసరలో నిర్వహిస్తున్న చింతన్ శిబిర్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 2 లక్షల రుణమాఫీ అనేది ఆర్థిక నిపుణులతో చర్చించిన తర్వాతనే ప్రకటించామని తెలిపారు. రాష్ట్ర అర్థిక పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోందని మండిపడ్డారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఈ పరిస్థితి నెలకొందన్నారు. ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఉత్తమ్ ఆరోపించారు. తెలంగాణ రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మరికొన్ని అంశాలను పొందుపర్చి ఏఐసీసీకి నివేదిస్తామన్నారు. జిల్లాల వారీగా కూడా చింతన్ శిబిర్ నిర్వహిస్తామన్నారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్‌ని జనంలోకి తీసుకెళ్లడం కోసమే ఈ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో తెలంగాణ

**అప్పుల కుప్పగా మార్చిన సిఎం కెసిఆర్**

**మండిపడ్డ మాజీమంత్రి ఈటెల రాజేందర్**



**హనుమకొండ, జూన్ 1 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో పరిపాలించటం చేతకాక సీఎం కేసీఆర్ ఇతర రాష్ట్రాల్లో తిరుగుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శలు గుప్పించారు. ఇటీవల వరుసగా చేపట్టిన యాత్రలు అందులో భాగమేనని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు పట్టించుకోకున్నా ఇతర రాష్ట్రాల సీఎంల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వద్ద అపాయిమెంట్ కోసం సీఎం కేసీఆర్ పడిగాపులు కాయటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న రైతులను వదిలి.. పక్క రాష్ట్రాల్లో చెక్కులు పంచటం సీఎం కేసీఆర్‌కు తగదన్నారు. 2018లో కేంద్రంలో చక్రం తిప్పుతా అని వెళ్లిన ముఖ్యమంత్రి బొక్కబోర్ల పడ్డారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు జీతాలు, సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వలేక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అని దుయ్యబట్టారు. చట్టాలను మార్చి అప్పులు తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రిని కాగ్ తప్పు పట్టిందన్నారు. ఇలా చేసిన 3లక్షల29 వేలకోట్లకు లెక్కలు చెప్పాలని ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు.

# టేక్మాల్ మండలంలో మూత పడ్డ మూగజివుల దవాఖానలు




**అందోల్, జూన్ 1 (అక్షర వెలుగు):** అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం లో మూత పడ్డ మూగ జీవుల దవాఖానలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు సంవర్ధక శాఖ నుండి 2013 నుండి నేటి వరకు సుమారు కొన్ని వేల కోట్ల పశువులను. గొర్రెలు బర్రెలు గేదెలు పాడి పశువులు మేకలు జెర్సీ ఆవులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాల కింద తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క గ్రామంలో పశు సంపదకు పశు పోషణ కు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కానీ మెదక్ జిల్లాలోని అత్యధిక పశు సంపద గల ఏకైక మండలం టేక్మాల్ ఈ మండలంలోని సుమారు 2 నుంచి 5 లక్షల వరకు పాడి పశు వులుఉంటాయి. ప్రజలు విటిపై జీవనోపాధి సాగిస్తుంటారు . మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలు. 15 గిరిజన తండాలు. ఉండగా మండలములో ప్రభుత్వ పశు వైద్యశాలలు లిటేక్మాల్, వేల్పుగొండగ్రామాలలో ప్రాథమిక ఉపకేంద్రలుగా కుసంగి, దనురా,గ్రామాల్లో, సబ్ సెంటర్లు గా, ప్రభుత్వ పశు వైద్యశాల ఉండడం విశేషం కానీ ఇట్టి ప్రభుత్వ పశువైద్యశాలు డాక్టర్లు లేక నిరుపయోగంగా ఉన్నాయి. పశువు ఆరోగ్య ఉప కేంద్రాల లో ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య సామాగ్రి, పశువులకు మందులు సరఫరా చేయాల్సి వుంటుంది , కానీ పై స్థాయి అధికారులు మత్రం మందులను ప్రవేట్ దవాఖాన లకు అమ్ముకుంటున్నారు. అనే ప్రస్తావన వస్తుంది.అలాగే మండల పరిధిలోని వారాంతపు సంత నిర్వహిస్తారు. ఈ సంతకు వివిధ జిల్లాల నుండి వివిధ మండలాల నుండి పశువులను అమ్మకాలకు కొనుగొలుకు ఈ వారాంతపు సంత పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. మండలంలో ఉన్న గ్రామాలలో ఏ ఒక్క పశువు కైనా ఏదైనా వ్యాధి సోకిన, గలికుంట, వ్యాధులు సోకిన పశువులకు ట్రీట్మెంట్ ఇవ్వడానికి మండలంలోని ఒక్క డాక్టర్ కూడా లేకపోవటం విశేషం, రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి పాడి పశువులను మేకలను ఆవులను గొర్రెలను, పంపిణీ చేస్తే, ముగ జీవులకు ఏదైనా వ్యాధి సోకితే కనీసం చికిత్స చేయలేని వ్యవస్థ మండల పరిధిలో చూస్తుందని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రం. ప్రభుత్వ పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి టేక్మాల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామాలలో ఉన్న పశువులకు తగిన వైద్యం అందించాలని కోరుతున్నారు.

# రెగోడ్ ఎస్.ఐ సత్యనారయణకు రాష్ట ఉత్తమ పోలీస్ ఆఫీసర్ అవార్డ్




**మెదక్, జూన్ 1 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం రెగోడ్ మండల ఎస్.ఐ సత్యనారయణ గార్కి రాష్ట్ర ఉత్తమ పోలీస్ ఆఫీసర్ అవార్డ్ వచ్చిన సందర్భంగా అల్లాదుర్గం అసెంబ్లీ నియోజక వర్గ సాధన కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు కే.బ్రహ్మం మరియు సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఇట్లాంటి నీతి, నిజాయితీ , నిబద్దత గుర్తింపు కు అవార్డ్ దక్కిందన్నారు. అనంతరం ఎస్. ఐ సత్యనారయణ మాట్లాడుతూ నా సేవలను గుర్తించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జోగినాత్, రధకిషన్, యాదుల్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నేరం జరిగిన 5 రోజుల్లోనే దుండగులనుచాకచక్యంగా వ్యూహాత్మకంగా ఛేదించిన సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో అభినందించిన ఎస్.పి. రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్







**మెదక్, జూన్ 1 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం రామాయంపేట సర్కిల్ ఆఫీస్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో జిల్లా ఎస్.పి. రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.... నేరం జరిగిన 5 రోజుల్లోనే దుండగులను పట్టుకున్నాం అని తేదీ: 26-05-2022 నాడు చేగుంట పట్టణంలో గుర్తుతెలియని దుండగులు మక్కరాజ్‌పేట్ గ్రామానికి చెందిన వినీత్ కుమార్ అనే వ్యక్తి స్కూటీ డిక్కీ నుండి 6,70,000/-. చోరికి పాల్పడిన సంగతి అందరికీ తెలిసిందేనని ఇట్టి కేసుకు సంబందించి సమాచారం అందుకున్న సీఐ రామాయంపేట, ఎస్ఐ చేగుంట గార్లు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఒక ప్రాథమిక అంచనాకు వచ్చి దుండగులు రెండు పల్సర్ బైక్‌లలో వచ్చిన నలుగురు వ్యక్తులు స్కూటీ డిక్కీలో నగదు చోరీకి పాల్పడినట్లు గుర్తించారని వెంటనే నిందితులను పట్టుకోవటానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐలు చేగుంట, రామాయంపేట, నిజాంపేట, సిబ్బందితో విచారణ జరిపి... నేరస్తులు కామారెడ్డి వైపు నుంచి వచ్చి నేరం చేసిన తర్వాత మళ్ళీ అక్కడికి వెళ్లినట్లు నిర్ధారణకు వచ్చామని, వెంటనే ప్రత్యేక బృందాలు ఈరోజు 01-06-2022న కామారెడ్డి టౌన్‌లోని బీడీ కాలనీ ప్రాంతంలో సుమారు 07:00 గంటలకు సోదాలు చేయగా అక్కడే గుడిసెలో ఉన్న నిందితులను పట్టుకుని రిమాండ్ కి తరలించామని అన్నారు.అలాగే ఈ కేసును నేరం జరిగిన 5 రోజుల్లోనే చాకచక్యంగా వ్యూహాత్మకంగా ఛేదించిన సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో అబినందించడం జరిగింది. నేరస్తుల వివరాలు: A-1. మురళీ దాస్ S/o రెడ్డి దాస్, వయస్సు: 30 సంవత్సరాలు, A-2. కాళీ దాస్ S/o భోలా దాస్, వయస్సు: 20 సంవత్సరాలు, A-3. అజయ్ దాస్ S/o చోటా నాగ దాస్, వయస్సు: 23 సంవత్సరాలు A-5.రెడ్డి దాస్ S/o అప్పలరాజు, వయస్సు: 60 సంవత్సరాలు, A-6.సుభాషిణి దాస్ W/o మురళీ దాస్, వయస్సు: 28 సంవత్సరాలు, A-4.శివ దాస్ S/oరెడ్డి దాస్, వయస్సు: 32 సంవత్సరాలు, (పరారీలో ఉన్నారు) A-7.పార్వతి దాస్, W/o తారాప్ దాస్ ఏ చోటూ, వయస్సు: 30 సంవత్సరాలు, (పరారీలో ఉన్నారు) అందరి గ్రామము పుర్బకోటే (V), కొరేయ్ PS, జాజాపూర్ జిల్లా, ఒడిశా రాష్ట్రం. కేసును ఛేదించిన సిబ్బంది వివరాలు కె.చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ రామాయంపేట ప్రకాష్‌గౌడ్, ఎస్ఐ చేగుంట రాజేష్, ఎస్ఐ రామాయంపేట శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నిజాంపేట్ ప్రోచయ్య ఎస్ఐ2 చేగుంట పీఎస్, పీసీలు ( బిక్షపతి,నాగభూషణం, స్రాజీద్,. భాస్కర్,రమేష్, మహేశ్ హెచ్‌జీ సూర్యప్రకాష్. ఈ సమావేశంలో తూప్రాన్ డి.ఎస్.పి. యాదగిరి రెడ్డి కె.చంద్రశేఖర్‌రెడ్డి, రామాయంపేట సీఐ ప్రకాష్‌గౌడ్,ఎస్ఐ చేగుంట శ్రీ.రాజేష్, ఎస్ఐ రామాయంపేట శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నిజాంపేట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపక్కన ఉన్నవారిపై దూసుకెళ్లిన కారు

### తీవ్రగాయాలతో నలుగురికి ఆస్పత్రిలో చికిత్స

**గ్వాలియర్, జూన్ 1 (అక్షర వెలుగు):** మధ్యప్రదేశ్ గ్వాలియర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుపై ఒకపక్కన ద్విచక్రవాహనాలను ఆపి మాట్లాడుకుంటున్న వారిపైకి వేగంగా వచ్చి ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. ప్రస్తుతం వీరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. మధ్యప్రదేశ్ ఇంధనశాఖ మంత్రి ప్రద్యుమన్ తోమర్ ఇంటి సమీపంలోలోనే ఈ ప్రమాదం జరగడం గమనార్హం. కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# కెసిఆర్ నిర్ణయాలతో రాష్ట్రం దివాళా

### చింతన్ శిబిర్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** కేసీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం దివాళా తీసిందని టీపీసీసీ మాజీ ప్రెసిడెంట్, కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. కీసరలో కాంగ్రెస్ రెండు రోజుల చింతన్ శిబిరం నిర్వహిస్తోంది. ఈ సమావేశాల్లో రాజస్థాన్‌లోని ఉదయ్ పూర్ డిక్లరేషన్ పై చర్చించనున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పలు కీలక అంశాలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ఈ వర్క్ షాప్‌కు హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ హయాంలో రాష్ట్రం తీవ్రం అప్పులు ఊబిలో చిక్కుకుపోయిందన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఇది పూర్తిగా టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమని మండిపడ్డారు. ఇక వర్క్ షాప్ లో ఉదయ్ పూర్ డిక్లరేషన్ పై చింతన్ శిబిర్ లో చర్చిచామన్న ఆయన... పార్టీని బలోపేతం చేసేందుకు పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ప్రజలకు దగ్గరయ్యేందుకు ఏం చేయాలో అవన్నీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు

# గీతకార్మికులకు సంక్షేమ పథకాలు

### కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

### గౌడ కలుస్తులకు అండగా ఉన్నామన్న మంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,జూన్ 1 (అక్షర వెలుగు):** : కల్లుగీత కార్మికులందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంది. ఎంతో ముందు చూపు ఉన్న వ్యక్తి సీఎం కావడం తెలంగాణ ప్రజల అదృష్టమని, కల్లుగీత కార్మికులకు లైసెన్సులు, కులవృత్తులను కాపాడేందుకు నిత్యం కృషిచేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 529 మంది గీత కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో రూ.5 కోట్లతో ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ ఏసీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని, రెండు నెలల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక గౌడ కులస్తులకు వైన్ షాపుల్లో రిజర్వేషన్లు, సొసైటీ పునరుద్ధరణ, కొత్త లైసెన్సులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గీ కార్మికులకు లైసెన్సులు దొరికేవి కావు. పైగా సొసైటీలు రద్దు చేసేవారని మంత్రి గుర్తు చేశారు. గీత కార్మికుల సంక్షేమం కోసం నిరంతంర కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ఎనిమిదేండ్లలో గీత కార్మికులపై ఒక్కకేసు, వేధింపులు లేకుండా సేవలు అందించామని మంత్రి వివరించారు. గీత కార్మికుడు మృతి చెందితే ఎక్స్ గ్రేషియాతో పాటు, 15 శాతం వైన్ షాపులలో రిజర్వేషన్లు తెచ్చిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ అన్నారు. బడ్జెట్లో గౌడ కులస్తులకు వంద కోట్లు కేటాయించామన్నారు. కేంద్రం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కక్ష గట్టింది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని మండిపడ్డారు. మత్స్య కార్మికులకు ఉన్న తరహాలో గీత కార్మికులకు ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలోనే సీఎం కేసీఆర్ తేనున్నారని మంత్రి వెల్లడించారు. అనంతరం సివిల్స్ లో 566వ ర్యాంకు సాధించిన కొండపాకకు చెందిన అఖిల్ యాదవ్‌ను అభినందించారు.

# అయోధ్యలో చురుకుగా రామలయ నిర్మాణం

### గర్భగుడి పనులకు సిఎం యోగి శంకుస్థాపన

### 2023 డిసెంబర్‌లోగా ఆలయ గర్భగుడి పనులు పూర్తి



**లక్నో, జూన్ 1 (అక్షర వెలుగు):** అయోధ్య రామాలయం పనులు శరవేగంగా సాగుతున్నాయి. బుధవారం గర్భగుడి సంబంధించిన పనులకు ఉత్తర్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శంకుస్థాపన చేశారు 2023 డిసెంబర్ కల్లా ఈ పనులు పూర్తవుతాయని కమిటీ అంచనా వేస్తోంది. శిలాపూజ కార్యక్రమం అనంతరం గర్భగుడి పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా.. రామాలయం నిర్మాణంలో భాగమైన ఇంజినీర్లను సత్కరించారు. దేశవ్యాప్తంగా మునులు, సాధువులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు అయోధ్య హనుమాన్ గఢీ ఆలయంలో యోగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2023 డిసెంబర్‌లోగా ఆలయ గర్భగుడి పనులు పూర్తవుతాయని రామాలయ పనులు చూసుకుంటున్న శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆశాభావం వ్యక్తం చేసింది.2024లోగా ఆలయ నిర్మాణం, 2025లోగా ఆలయ సముదాయంలోని ఇతర నిర్మాణాలు పూర్తవుతాయని రామమందిరం నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా చెప్పారు. 2.7 ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన ఆలయాన్ని నిర్మిస్తున్నారు. మందిరం పొడవు 360 అడుగులు, వెడల్పు 235 అడుగులు ఉండనుంది. మూడు అంతస్తులతో నిర్మించనున్న ఈ మందిరం ఎత్తు 161 అడుగులు ఉంటుంది. రెండున్నర అడుగుల పొడవు ఉన్న 17 వేల రాళ్లను మందిరం నిర్మాణంలో ఉపయోగిస్తున్నారు. అయోధ్యలో రామాలయం నిర్మాణానికి మార్గం సుగమం చేస్తూ 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. 2020 ఆగస్టు 5న అయోధ్య రామ మందిర నిర్మాణం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. వేద మంత్రాల మధ్య ఆలయానికి పునాది రాయి వేశారు. అప్పటి నుంచి నిర్మాణ పనులు చకచకా జరిగిపోతున్నాయి. వచ్చే ఎన్నికల్లోగా దీనిని పూర్తి చేయాలన్న సంకల్పం కనిపిస్తోంది.

# ఇడి నోటీసులపై రేవంత్ మండిపటు

### మోడీని గద్దె దించే ఉద్యమానికి కాంగ్రెస్ నాయకత్వం



**హైదరాబాద్, జూన్ 1 (అక్షర వెలుగు):** ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ఈడీ నోటీసులు ఇవ్వడంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ప్రధాని మోడీ తీరుపై నేతలు మండిపడ్డారు. నోటీసులపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రధాని మోదీకి ఎనిమిదేళ్ల పాలన తర్వాత కూడా కాంగ్రెస్సే కలలోకి వస్తున్నట్టుందని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి ఇచ్చిన ప్రైవేటు ఫిర్యాదుపై నమోదు చేసిన కేసును ఎనిమిదేళ్లుగా సాగదీస్తూ వస్తున్నారని చెప్పారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీకు ఈడీ ద్వారా నోటీసులు ఇప్పించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. బీజేపీది, బ్రిటీషువారిది ఒక్కటే భావజాలమని ఎద్దేవా చేశారు. నాడు వారి అణచివేత, దౌర్జన్యానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడిందని చెప్పారు. ఇప్పుడు వారి భావజాలానికి వారసులైన బీజేపీ -మోదీ అణచివేత, కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు. నాటి స్వాతంత్య్ర సంగ్రామానికి కాంగ్రెస్ నాయకత్వం వహించిందని.. నేడు మోదీని గద్దె దింపే ఉద్యమానికి కూడా నాయకత్వం వహిస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, సోనియాగాంధీకి ఈడీ నోటీసులు పంపడంలో ఆశ్చర్యం లేదని మాజీ ఎంపీ రేణుకాచౌదరి వ్యాఖ్యానించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే నోటీసులు ఇచ్చారని తప్పుబట్టారు. ఎదిరించేవారికి నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. రాహుల్, సోనియాను కేసులు పెట్టి వేధిద్దాం అనుకుంటున్నారని, గాంధీ కుటుంబానికి భయపడటం తెలియదని రేణుకాచౌదరి పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ అవినీతి కేసులో సోనియాకు రాహుల్ గాంధీకి ఈడీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాహుల్ ఈ నెల 2న, సోనియా ఈ నెల 8న తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ సమన్లు పంపింది. అయితే రాహుల్ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారని ఈ నెల 5న హాజరయ్యేందుకు అనుమతినవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఈడీని కోరింది.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షులకు పదవీ యోగం

### పనిచేసిన వారందరికీ బిజెపిలో ఉన్నత స్థానం

### జాబితాలో వెంకయ్యనాయుడు, దత్తాత్రేయ,హరిబాబు, కిషన్ రెడ్డిలు



**హైదరాబాద్,జూన్ 1 (అక్షర వెలుగు):** జూన్ పదిన జరగనున్న రాజ్యసభ ఎన్నికల కోసం బీజేపీ ఇంఛార్జ్‌లను నియమించింది. కేంద్ర పర్యాటక మంత్రి కిషన్ రెడ్డిని కర్నాటక రాజ్యసభ ఎన్నికల ఇంఛార్జ్‌గా నియమించారు. రాజస్థాన్‌కు నరేంద్ర సింగ్ తోమర్, హర్యానాకు గజేంద్ర సింగ్ షెకావత్, మహారాష్ట్రకు అశ్విని వైష్ణవ్‌ను నియమించారు. ఇదిలావుంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపి అధ్యక్షులుగా పనిచేసిన వారికి, ఉమ్మడి ఎపిలో బిజెపి అధ్యక్షులుగా పనిచేసిన వారికి ఉన్నతపదవులు దక్కాయి. ఇందులో వెంకయ్యనాయుడు, దత్తాత్రేయ, దివంగత వి.రామారావు, డాక్టర్ హరిబాబు, కిషన్ రెడ్డి,తాజాగా లక్ష్మణ్‌లు ఉన్నారు. ఉమ్మడి ఎపిలో బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన వెంకయ్యనాయుడు కేంద్రంలో బిజెపి అధ్యక్ష పదవిని చేపట్టారు. అలాగే కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా ఉన్నారు. దివంగత వి.రామారావు సిక్కిం గవర్నర్‌గా పని చేశారు. అలాగే బండారు దత్తాత్రేయ ప్రస్తుతం హర్యానా గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ఇకపోతే కిషన్ రెడ్డి కేంద్రమంత్రి కాగా, తాజాగా మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కు రాజ్యసభకు ఎంపిక చేశారు. ఇక ఎపి అధ్యక్షుడుగా పనిచేసిన డాక్టర్ హరిబాబును త్రిపుర గవర్నర్‌గా నియమితుల య్యారు. మొత్తంగా బిజెపి అధ్యక్షులందరికీ ఏదో ఓ సమయంలో పదవులు వరిస్తూనే ఉన్నాయి. ఇకపోతే తాజాగా తెలంగాణకు చెందిన రాజ్యసభలో 10 మంది తెలంగాణకు చెందిన వారు అడుగుపెట్టబోతున్నారు. ఈసారి అనూహ్యంగా వారి సంఖ్య పదికి చేరనున్నది. టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, రాజ్యసభలో పార్టీ ఉపనేత కేఆర్ సురేశ్‌రెడ్డి, సంతోష్‌కుమార్, బడుగుల లింగయ్యయాదవ్ ఉండగా, ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో గెలిచి సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుతం రాజ్యసభలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అదేవిధంగా మరో 2 స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో దీవకొండ దామోదర్‌రావు, హెటిరో డ్రగ్స్ వ్యవస్థాపకుడు బండి పార్థసారథిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 3న వారిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి నుంచి ధ్రువపత్రాలు అందుకోనున్నారు. రాష్ట్ర కోటా ప్రకారం టీఆర్ఎస్ రాజ్యసభసభ్యులుగా ఏడుగురితో పరిపూర్ణం అవుతుంది. ఏపీ నుంచి రాష్టానికి చెందిన ఆర్ కృష్ణయ్య, నిర్మల్ జిల్లాకు చెందిన న్యాయవాది నిరంజన్‌రెడ్డి ఎన్నిక కానున్నారు. మంగళవారం యూపీ నుంచి డాక్టర్ కే లక్ష్మణ్ నామినేషన్ దాఖలు చేశారు. వీరితో కలిపి మొత్తం 10 మంది తెలంగాణ నేతలు రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించనున్నారు. అలాగే బిజెపికి కూడా రాజ్యసభలో ప్రాతినిధ్యం పెరగగబోతున్నది.

## కెకెకు బెంగాల్ ప్రభుత్వం గన్ శాల్యూట్

**కోల్‌కతా,జూన్ 1 (అక్షర వెలుగు):** కోల్‌కతాలో మంగళవారం కన్నుమూసిన ప్రముఖ గాయకుడు కృష్ణకుమార్ కున్నాథ్(కేకే)కు బంగాల్ ప్రభుత్వం ఘన నివాళులు అర్పించింది. రవీంద్ర సదన్‌లో ఆయన భౌతిక కాయానికి భద్రతా బలగాలు గన్ సెల్యూట్ చేశాయి. బంగాల్ సీఎం మమతా బెనర్జీ కేకే పార్థివదేహం వద్ద పుష్పాంజలి ఘటించారు. కేకే కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోల్‌కతాలో మంగళవారం లైవ్ ప్రదర్శన ఇచ్చిన కేకే.. తన హోటల్‌కు వచ్చి హఠాత్తుగా కుప్పకూలిపోయారు. వెంటనే ఆయన్ను నగరంలోని సీఎంఆర్ఐ ఆసుపత్రికి తరలించగా.. కేకే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# కెసిఆర్ కిట్‌తో గర్భిణీల జీవితాల్లో వెలుగు

### తల్లీబిడ్డల సంక్షేమానికి చర్యలు

### పేదింటి మహిళకు వరంగా పథకం

### ఉమ్మడి జిల్లాలో పెరిగిన సాధారణ ప్రసవాలు



**వరంగల్, జూన్ 1 (అక్షర వెలుగు):** ఆరోగ్య తెలంగాణను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న కెసిఆర్ కిట్ పథకం సత్ఫలితాలు ఇస్తోంది. తల్లీ,బిడ్డలా సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్దితో కె.సి.ఆర్. కిట్ పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకానికి జిల్లలో మంచి ఆదరణ లభిస్తున్నది. వరంగల్ పట్టణ, గ్రామీణ అనే తేడా లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య ఎంతో పెరిగాయి. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు మాతా, శిశు సంరక్షణ భాద్యతలు ప్రభుత్వం తీసుకోవడం పేద, బలహీన వర్గాల మహిళలకు ఎంతో భారం తప్పినట్లుగా మారింది. బాలింతల పౌష్టికాహారం లోప నివారణకు,ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు, తల్లి,బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు ఈ పథకం దోహదం చేస్తున్నది. తల్లి బిడ్డలకు ఎలాంటి ప్రాణ హాని లేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నారు. స్త్రీలు దారిద్య్ర రేఖకు దిగువ వున్న మహిళల పరిస్థితి దయనీయంగా ఉంటున్నది. పైగా ఈ సమయంలో ఉపాధి లేకపోవడంతో సంపాదనం లేక పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. ఇది ప్రసవ సమయంలో ప్రనహానికి దారితీస్తుంది. పైగా ఇళ్ళ వద్ద ప్రసవాల వల్ల మాతా, శిశు మరణాలు సంభవిస్తున్నాయి. గర్భిణిలకు మరో జన్మగా మారుతోంది. ఈ దయనీయ పరిస్థితిని నివారించేందుకు ఆసుపత్రులను సమూలంగా సంస్కరించి సకల వసతులు కల్పించింది. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించి నిపుణులైన వైద్యులచే ప్రసవాలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది . హన్మకొండ, వరంగల్ ప్రసూతి ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగు పరిచి, అవసరమైన ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసారు. గర్భిణులను ఆస్పత్రులకు చేర్చేందుకు ప్రత్యేక వాహనాలను 102 ను ఏర్పాటు చేసారు. గర్భిణిగా ఉన్నప్పుడు ఆసుపత్రిలో పరీక్షలకు తీసుకు వచ్చేందుకు సైతం ఈ వాహనాలు వినియోగి స్తున్నారు. ఈ పథకం క్రింద జిల్లాలో నాలుగు వాహనాలు సమకూర్చారు. ఇందులో రెండు వాహనాలు వరంగల్ సికెఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసారు. మిగిలిన రెండు వాహనాలు హన్మకొండ ప్రసూతి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసారు. 2017 జూన్ లో కెసిఆర్ కిట్ ప్రవేశపెట్టిన తర్వాత జిల్లలో 11 పి.హెచ్.సి ల్లో ప్రసవాల సంఖ్య భారీగా పెరిగి, బలహీన వర్గాల మహిళలు ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రాధాన్యత నిస్తున్నారు. మాతా, శిశు మరణాల రేటు తగ్గు ముఖం పడుతున్నాయి. వ్యాధి నిరోధక టీకాలు, విడతల వారిగా ఇచ్చే నగదు సహాయం అనుసధనం చేయడం వల్ల సకాలం లో పిల్లలకు టీకాలు వేయించే వారి సంఖ్య పెరిగింది. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువు 9 నెలాలూ వచ్చు వరకు ఈ పథకం క్రింద రూ.12 వవేలు/రూ.13 వేలు ఆర్థిక సహాయం నగదు బదిలీ ద్వారా వారి బ్యాంకు ఖాతాలోకి నేరుగా అందజేస్తున్నారు. పథకం రెండు ప్రసవాలకు మాత్రమే పరిమితంగా ప్రకటించారు. కెసిఆర్ కిట్ లు అందుకున్న వారిలో 90 శాతం మహిళలకు పేద, మధ్య తరగతి వర్గాలకు చెదిన వారు కావడం గమనార్హం. ఈ పథకం మహిళల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించింది అనడం లో అతిశయోక్తి లేదు.





# చలన చిత్రం

## కార్తికేయ-2 మోషన్ పోస్టర్ విడుదల



యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ గత చిత్రం 'అర్జున్ సురవరం' మంచి విజయం సాధించింది. ఫేక్ సర్టిఫికెట్స్ స్కామ్ నేపథ్యంలో ఆసక్తికరమైన కథాకథనాలతో ఈ సినిమా ప్రేక్షకుల్ని విశేషంగా అలరించింది. ప్రస్తుతం నిఖిల్ ముచ్చటగా మూడు చిత్రాల్లో నటిస్తున్నాడు. వీటిలో 'కార్తికేయ 2' చాలా ప్రత్యేకమైన చిత్రం. ఎనిమిదేళ్ళ క్రితం విడుదలైన 'కార్తికేయ' చిత్రానికిది సీక్వెల్ అన్న సంగతి తెలిసిందే. మొదటి భాగం ప్రేక్షకుల్ని బాగా థ్రిల్ చేయడంతో.. అంతకు మించిన స్థాయిలో కథాకథనాల్ని రెండో భాగం కోసం సిద్ధం చేశారు. మొదటి భాగం తెరకెక్కించిన చందు మొండేటి రెండో భాగానికీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మరో ప్రత్యేకత ఏంటంటే.. దీన్ని పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో సైతం విడుదల చేయబోతున్నారు. జూన్ 1 నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా.. ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ను విడుదల చేయడంతో పాటు.. సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు మేకర్స్. ఒక షిప్ లో హీరో నిఖిల్, శ్రీనివాసరెడ్డి, అనుపమా పరమేశ్వరన్ ఏదో మిషన్ పై బైలుదేరుతున్న లుక్ ఆకట్టుకుంటోంది. ఇక 'కార్తికేయ 2' చిత్రాన్ని జూలై 22న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో విడుదల చేయబోతున్నారు. మొదటి భాగంలో స్వాతి రెడ్డి కథానాయికగా నటిస్తే.. రెండో భాగంలో మలయాళ బ్యూటీ అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించనుండడం విశేషం. శ్రీకృష్ణ తత్వంపై ఎపిక్ డివోషనల్ జెర్నీగా ఈ సినిమా తెరకెక్కనున్నదని పేర్కొన్నారు మేకర్స్. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్స్ పై సంయుక్తంగా ఈ సినిమా నిర్మాణం జరుపుకుంటోంది. కీరవాణి తనయుడు కాలభైరవ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నిఖిల్ కు ఏ స్థాయిలో సక్సెస్ అందిస్తుందో చూడాలి.

## మరో వందరోజుల్లో బ్రహ్మాస్త్ర విడుదల




బ్రహ్మాస్త్ర ఫిల్మ్‌కు చెందిన కొత్త అప్‌డేట్ వచ్చింది. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ ఈ ఫిల్మ్‌కు చెందిన కొత్త టీజర్‌ను రిలీజ్ చేశారు. ఆలియా భట్, రణ్‌బీర్ కపూర్‌తో పాటు ఇతర స్టార్స్ ఉన్న ఆ టీజర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. బాలీవుడ్ హీరో అమితాబ్ బచ్చన్, టాలీవుడ్ హీరో నాగార్జున, మౌనీ రాయ్ సీన్లతో ఉన్న టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫిల్మ్‌లో శివుడిగా రణ్‌బీర్, ఈషాగా ఆలియా నటిస్తోంది. అయితే ప్రొఫెసర్ అరవింద్ చతుర్వేది పాత్రను అమితాబ్ పోషిస్తున్నాడు. పురావాస్తుశాఖ నిపుణుడు అజయ్ వశిష్ఠ్ పాత్రలో నాగార్జున నటిస్తున్నాడు. దమయంతీ పాత్రలో మౌనీ రాయ్ నటిస్తున్నట్లు తెలుస్తోంది. బ్రహ్మాస్త్ర సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను జూన్ 15వ తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇవాళ ప్రత్యేకమైన రోజు అని, అందుకే టీజర్‌ను రిలీజ్ చేస్తున్నామని డైరెక్టర్ అయాన్ తెలిపారు. మరో వంద రోజుల్లో సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు కూడా వెల్లడించారు.

## పెళ్లి పీటలకు ఎక్కనున్న నటి పూర్ణ

ప్రముఖ నటి పూర్ణ  తన కాబోయే భర్తను పరిచయం చేసి సర్‌ప్రైజ్ చేసింది. ఇటీవల కాలంలో చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు తారలు పెళ్ళి చేసుకొని కొత్త జీవితం ప్రారంభిస్తున్నారు. ఈ క్రమంలోనే పూర్ణ కూడా త్వరలో పెళ్లి పీటలెక్కబోతోంది. ఈ విషయాన్ని తనే స్వయంగా వెల్లడించింది. తెలుగులో పూర్ణ నటించిన మొదటి సినిమా శ్రీ మహాలక్ష్మి. నటుడు, దరకుడు రవిబాబు  తెరకెక్కించిన అవును , అవును 2, అలాగే అల్లరి నరేష్  హీరోగా నటించిన సీమ టపాకాయ్ చిత్రాలలో హీరోయిన్‌గా నటించి టాలీవుడ్‌లో మంచి గుర్తింపును తెచ్చుకుంది.



## రామ్‌తో బోయపాటి సినిమా

పూజా కార్యక్రమాలతో ప్రారంభం

హీరో రామ్ పోతినేని కెరీర్ పరంగా దూసుకెళ్తున్నాడు. ఇప్పటికే ఆయన నటించిన ది వారియర్ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. తాజాగా మరో చిత్రాన్ని యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ హీరో రామ్ పోతినేని కాంబినేషన్‌లో ఓ పాన్ ఇండియా మూవీ పట్టాలెక్కించాడు. మాస్ డైరెక్టర్ బోయపాటి, రామ్ పోతినేని కాంబినేషన్‌లో ఓ పాన్ ఇండియా మూవీ తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. జూన్ 1 బుధవారం పూజా కార్యక్రమాలతో ఈ  సినిమా ప్రారంభం అయ్యింది.   హీరో రామ్ మీద చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ క్లాప్ ఇచ్చారు. చిత్ర దర్శకులు బోయపాటి శ్రీను గౌరవ దర్శకత్వం వహించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో దర్శకులు లింగుస్వామి, బోయపాటి శ్రీను గౌరవ దర్శకత్వం వహించారు. ప్రొడక్షన్ నెంబర్9గా  శ్రీనివాసా వెంకట్ ప్రభు స్క్రిప్ట్ అందజేశారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్9గా  శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అఖండ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత బోయపాటి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. దర్శకుడిగా ఆయన ఇది 10వ సినిమా. హీరో రామ్ 20వ సినిమా ఇది. ఈ సందర్భంగా శ్రీనివాసా చిట్టూరి మాట్లాడుతూ ..బోయపాటి శ్రీను దర్శకత్వంలో సినిమా ప్రారంభించడం సంతోషంగా ఉంది. 'ది వారియర్' తర్వాత మా హీరో రామ్‌తో వెంటనే మరో సినిమా చేయడం ఆనందంగా ఉంది. మా సంస్థలో ప్రతిష్ఠాత్మక చిత్రమిది. భారీ బ్జడెట్ తో, హై టెక్నికల్ వాల్యూస్ తో ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీ ఎత్తున సినిమా విడుదల చేయబోతున్నాం. ఇతర తారాగణం, సాంకేతిక నిపుణుల వివరాలు అతి త్వరలో వెల్లడిస్తాం' అని అన్నారు.



# 3న అమెజాన్ ప్రైమ్‌లో కెజిఎఫ్-2 విడుదల

కన్నడ సినిమా చరిత్రలోనే సంచలనం సృ-ష్టించిన కేజీఎఫ్ సినిమా ఎంతటి ఘన విజయం సాధించిందో



అందరికీ తెలిసిందే. అదే ఉత్సాహంతో దానికి సీక్వెల్ గా సెన్సేషన్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించిన కేజీఎఫ్ చాప్టర్ 2 సైతం కనీవినీ ఎరుగుని రీతిలో.. ఇప్పటికీ రోజుకో రికార్డు బ్రేక్ చేస్తూ కలెక్షన్ పంట పండిస్తూ విజయ పథంలో దూసుకుపోతోంది. ఎప్రిల్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం... బాలీవుడ్‌లో రికార్డు స్థాయిలో కలెక్షన్స్ రాబట్టి రూ.400 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టింది. నార్త్ లోనూ బాహుబలి తర్వాత అంతటి ఘనత సాధించిన సినిమాగా కేజీఎఫ్ 2 నిలిచి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఇక ఇటీవలే రూ.1200కోట్ల క్లబ్ లో అడుగుపెట్టగా.. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీలోనూ సందడి చేస్తూ.. తన హవా కొనసాగిస్తోంది. ఇకపోతే తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ మూవీ హక్కులను అమెజాన్ ప్రైం వీడియోస్ సొంతం చేసుకుంది. ఇంతకు ఈ చిత్రం ఓటీటీలో రిలీజ్ అయినా..పే ఫర్ వ్యూ అనే పద్దతిలో  సబ్‌స్క్రైబర్లు అదనంగా రూ.199 పెట్టి సినిమా చూసే విధానాన్ని అందుబాటులోకి  తెచ్చినప్పటికీ.. తాజాగా ఆ పద్ధతిని తొలగించి ఫ్రీ గా వీక్షించేందుకు వెసులుబాటు కల్పిస్తోంది అమెజాన్. ఈ నేపథ్యంలో జూన్ 3 నుంచి సబ్‌స్క్రైబర్‌లు ఈ చిత్రాన్ని ఉచితంగా చూసే అవకాశాన్ని కల్పించడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో.. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్, నటి రవీణ టాండన్ రావూరమేష్, ప్రకాశ్‌రాజ్‌లు కీలకపాత్రల్లో నటించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com